# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 26-06-2025** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. అభివృద్ధి ప్రాజెక్టులు, పథకాలను పూర్తి చేసేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సూచించారు.
2. రాజ్యాంగాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకోవడం అందరి బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.
3. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ఈరోజు పర్యటించనున్నారు.
4. వర్షాకాలంలో వచ్చే వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.
5. హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల్లో జరిగే బోనాల ఉత్సవాలు ఈరోజు నుంచి ప్రారంభమయ్యాయి.

==========================

ఆధార్ సంబంధిత ఫిర్యాదులు, ఆయుష్మాన్ భారత్ అల్యూమినియ శుద్ధి పరిశ్రమల విస్తరణ ప్రాజెక్టు వంటి అంశాలపై ఢిల్లీ నుండి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో దృశ్య మాధ్యమ సమావేశం నిన్న నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ వివిధ ప్రగతి ప్రాజెక్టులు, పథకాలను సకాలంలో పూర్తి చేసేందుకు అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆయా రాష్ట్రాల కార్యదర్శులతో పలు ప్రాజెక్టులు, పథకాల ప్రగతిని సమీక్షించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

--------------------------

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అద్యక్షతన కేంద్ర మంత్రివర్గం నిన్న ఢిల్లీలో సమావేశమయ్యింది. ఈ సమావేశంలో దేశ అత్యవసర పరిస్తితి సమయంలో రాజ్యాంగ పరిరక్షణకు ప్రాణాలను అర్పించిన వారికి నివాళు లర్పించారు. అనంతరం మంత్రివర్గం సమావేశ వివరాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్ పాత్రికేయులకు వెల్లడించారు. పూణే మెట్రో రైలు ఫేజ్ 2 కు మంత్రి మండలి అంగీకారం తెలిపిందని చెప్పారు ఉత్తరప్రదేశ్లోని ఆగ్రాలో అంతర్జాతీయ బంగాళాదుంప కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి మంత్రివర్గం

ఆమోదం తెలిపిందని అశ్విని వైష్ణవ్ పేర్కొంటూ...

వాయిస్... 30 సెకన్లు

----------------------------

పేదరిక నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యం – పీ4 అమలుపై నిరంతరం సమీక్షించాలని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో పీ4 విధానంఅమలు, మార్గదర్శుల గుర్తింపు, బంగారు కుటుంబాల ఎంపిక అంశాలపై ముఖ్యమంత్రి నిన్న సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, పేదలకు సాయం చేసేందుకు చాలామంది ఆసక్తిగా ఉన్నారని, అలాంటి వారికి పీ4ను వేదికగా మార్చాలని అన్నారు.

----------------------------

రాజ్యాంగాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకోవడం అందరి బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నిన్న నిర్వహించిన 'సంవిధాన్ హత్య దివాస్' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..భారతదేశ చరిత్రలో అత్యవసర పరిస్థితి ఒక మాయని మచ్చ అని అన్నారు. 1975 జూన్ 25 ప్రజాస్వామ్యానికి చీకటి రోజని ముఖ్యమంత్రి పేర్కొంటూ,

వాయిస్...34 సెకన్లు

కాగా ముఖ్యమంత్రి ఈరోజు గుంటూరులో అంటువ్యాధుల అవగాహన ర్యాలీని ప్రారంభిస్తారు.

----------------------------

ఆంధ్ర ప్రదేశ్‌లోని తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ఈరోజు పర్యటించనున్నారు. రాజమహేంద్రవరం పుష్కర్ ఘాట్ వద్ద అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్ట్ కు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, ఉప ముఖ్యమంత్రి కెపవన్ కళ్యాణ్, రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు పురందేశ్వరి ఈరోజు శంకుస్థాపన చేస్తారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అధికా7రులతో కలిసి నిన్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ,

వాయిస్ ..30 సెకన్లు

----------------------------

వర్షాకాలంలో వచ్చే వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ అధికారులతో ముఖ్యమంత్రి నిన్న సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్షాకాలంలో వచ్చే సమస్యల నివారణకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని, రోడ్లపై నీరు నిలిచే ప్రాంతాలను సరిచేయాలని అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

---------------------------

ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు సాంకేతిక పరిజ్ఞానం సాయంతో ప్రణాళికలు రూపొందించాలని, జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ –ఎన్.డి.ఎం.ఎ. ప్రతినిధులు నావల్ ప్రకాశ్, అభిషేక్ బిశ్వాస్, అభినవ్ వాలియా పేర్కొన్నారు. విపత్తుల నిర్వహణ పరిస్థితుల అధ్యయనం చేస్తున్న కేంద్ర బృందం నిన్న విశాఖపట్నంలో అధికారులతో సమావేశమైంది. ఈ సందర్భంగా విపత్తుల నిర్వహణలో సాచేత్ యాప్, కృత్రిమ మేధ, డ్రోన్ వ్యవస్థలను వినియోగించుకోవాలని చెప్పారు. ప్రకృతి విపత్తులపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, విరివిగా మాక్ డ్రిల్స్ నిర్వహించాలని సూచించారు.

---------------------------

హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల్లో జరిగే బోనాల ఉత్సవాలు ఈరోజు నుంచి ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఈరోజు గోల్కొండ జగదాంబిక ఎల్లమ్మ తల్లికి తొలి బోనం సమర్పిస్తారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

కాగా.. బోనాల నిర్వహణ కోసం ప్రభుత్వం 20కోట్ల రూపాయలు మంజూరు చేసింది. ఆషాఢ మాసంలో ముందుగా నగరంలోని గోల్కొండ బోనాలు జూన్ 29న జులై 1, 2 తేదీల్లో బల్కంపేట ఎల్లమ్మ బోనాలు, జూలై 10న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి ముఖ్యమంత్రి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. జులై 20న లాల్ దర్వాజా బోనాలు.. జులై 23న చార్మినార్ భాగ్యలక్ష్మి బోనాలు జరుగుతాయి.

---------------------------

తెలంగాణ పర్యాటకానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని ఆ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ మండలం సోమశిల, అమరగిరి, జటప్రోల్‌లో నిన్న పర్యటించిన ఆయన పుష్కర ఘాట్లు, కృష్ణానది, అమరగిరి ఐల్యాండ్‌లో నిర్మిస్తున్న 18 నూతన కాటేజీల స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ

వాయిస్ .. 33 సెకన్లు

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రస్తుత వాతావరణ పరిస్థితి గురించి అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం అధికారి ఎమ్. వెంకటరావు ఆకాశవాణి ప్రాంతీయ వార్తా విభాగానికి వివరిస్తూ..

వాయిస్…27 సెకన్లు

మరోవైపు.. తెలంగాణాలోని కొన్ని జిల్లాల్లో రానున్న 4 రోజులపాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

====================